గుండెల నిండా.. త్రివర్ణ జెండా



సబ్ కలెక్టరేట్‌లో జెండా వందనం చేస్తున్న సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్



కోనలో భారీ త్రివర్ణపతాకం ఊరేగింపు



జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ నరసింహులు ఎంపీడీవో రమేష్ బాబు



పీలేరులో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దారు భీమేశ్వరరావు



గ్యారంపల్లె ఏపీఆర్‌జేసీలో విద్యార్థుల విన్యాసాలు



పీలేరులో విద్యార్థులతో సైనికులు



గుర్రంకొండలో మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు

స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. గుండెల నిండా దేశ భక్తి నింపుకొని త్రివర్ణ జెండా ఎగురవేశారు. స్వేచ్ఛా వాయువులు అందించిన స్వాతంత్య్ర సమర యోధులకు నివాళి అర్పించారు. దేశ భక్తి గీతాలకు విద్యార్థుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. జాతీయ నాయకుల వేషధారణతో విద్యార్థులు మెరిసిపోయారు. దేశ స్వాతంత్య్రం రావడానికి ప్రాణ త్యాగాలు చేసిన వారిని స్మరించుకుంటూ అతిథులు వారి కృషిని విశదీకరించారు. అనంతరం ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

మదనపల్లె : మదనపల్లె మున్సిపాలిటీ, నిమ్మనపల్లె, రామసముద్రం, మదనపల్లె మండలాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. జెడ్పీ, విజయభారతి పాఠశాలలు, హైస్కూల్, బాలికల ప్రభుత్వ జూనియర్ , మహిళా డిగ్రీ, బీటీ కళాశాలలు నక్కలదిన్నె మదర్సా, యూనియన్ క్లబ్, టిప్పుసుల్తాన్ గ్రౌండ్స్, బడేమకాన్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సబ్ కలెక్టరేట్‌లో సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ మహాత్మా గాంధీ విగ్రహానికి పూజా కార్యక్రమాలతో నివాళులర్పించారు. ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.సబ్ కలెక్టర్ మాట్లాడుతూ...ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపుమేరకు వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకెళ్లాలన్నారు. మున్సిపాలిటీలో చైర్ పర్సన్ మనూజారెడ్డి, మండల కార్యాలయంలో ఎంపీపీ రెడ్డెమ్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పాల్గొన్నారు. భరతమాత, గాంధీజీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్‌కుమార్‌రెడ్డి గ్రీన్‌ల్యాండ్‌లో, సీటీఎం జెడ్పీహైస్కూల్‌లో జెడ్పీటీసీ ఉదయ్‌కుమార్, సర్పంచ్ ఆనంద పార్థసారథి, వెలుగుచంద్ర పాల్గొని జెండా ఎగురవేశారు. సీటీఎం క్రాస్ రోడ్‌లో సర్పంచ్ బండపల్లి ఈశ్వరమ్మ గ్రీన్ అంబాసిడర్లకు సన్మానం నిర్వహించారు. బీజేవైఎం రాష్ట్ర నాయకులు బండి ఆనంద్ ఆధ్వర్యంలో రామాలయం గుడి నుంచి పుర వీధుల్లో భరతమాత చిత్రపటాన్ని ఊరేగించారు. బీజేపీ కార్యాలయంలో బీజేపీ నాయకులు ఆకుల కృష్ణమూర్తి, యల్లంపల్లె ప్రశాంత్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. కాంగ్రెస్ కార్యాలయంలో రెడ్డి సాహెబ్ , జెండా ఎగురవేశారు. ఆర్టీసీ-1 డిపోలో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి జెండా ఎగురవేశారు. కృష్ణారెడ్డి సిద్ధార్థ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్.కృష్ణారెడ్డి జెండా ఎగురవేశారు.

కలికిరిలో..

కలికిరి: కలికిరిలోని పాళెం వద్ద సీఆర్‌పీఎఫ్(సీఐపీటీ-3) కేంద్రంలో డీఐజీ అనుపమ్‌శర్మ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర వేడుకలు నిర్వహించారు. కలికిరి పట్టణం వరకు జవాన్లు జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. పాళెం వద్దనున్న ఐటీబీపీ బెటాలియన్, బీఎస్ఎఫ్ కేంద్రాల్లో జరిగిన వేడుకల్లో సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ నీరజ్‌కుమార్ పాండే, డిప్యూటీ కమాండెంట్ ప్రసాద్, అసిస్టెంట్ కమాండెంట్లు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో వైస్ ఎంపీపీ గాయత్రి, పోలీస్ స్టేషన్‌లో సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి, తహశీల్దారు కార్యాలయంలో తహసీల్దారు మహేశ్వరిబాయ్, రైల్వే స్టేషన్‌లో ఎస్ఎంఆర్.దీపక్‌కుమార్, జేఎన్‌టీయూ కళాశాలలో ప్రిన్సిపల్ డా.ఎం.వెంకటేశ్వరావు, జెండా ఆవిష్కరించారు. కలికిరి పాఠశాలలో ప్రిన్సిపల్ గ్రూప్ కెప్టెన్ సీఎస్ పరదేశి జాతీయ జెండా ఆవిష్కరించారు. పరేడ్ నిర్వహించిన విద్యార్థులు గౌరవ వందనం చేశారు. సైనిక పాఠశాల విద్యార్థుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

వాల్మీకిపురంలో

వాల్మీకిపురం: స్థానిక జూనియర్ సివిల్ కోర్టు నందు జూనియర్ సివిల్ జడ్జి గురు అరవింద్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. తహశీల్దారు పామిలేటి, ఎంపీడీఓ మనోహరరాజు, పంచాయతీ ఈవో ఉదయ్‌కుమార్, ఎస్సై నాగేశ్వరరావు, ఏఈ జాకీర్ తమ కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ క్రిష్ణమూర్తి, ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ ఫైరోజా బేగం, స్వతంత్ర భారతి ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో కరస్పాండెంట్ ఎఎస్ఎస్.కుమార్, పీవీసీ ప్రభుత్వోన్నత పాఠశాలలో హెచ్ఎం.సావిత్రి, జడ్పీ బాలికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం శ్రీదేవి, ఇరిగేషన్ కార్యాలయంలో జేఈ రామచంద్ర, పీవీసీ ప్రభుత్వ జూనియర్ కళాశాలో ప్రిన్సిపల్ ఉమాఅమరేశ్వరి, విశ్రాంత సైనికుడు లక్ష్మినారాయణ జాతీయ పతాకానికి గౌరవ వందనం చేశారు.

తంబళ్లపల్లెలో

తంబళ్లపల్లె: స్థానిక సివిల్ కోర్టులో న్యాయమూర్తి ఉమర్‌ఫరూక్, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు హరిప్రసాద్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శివకుమార్, సీహెచ్‌సిలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటరామయ్య, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అనసూమయ్మ జాతీయజెండా ఎగురవేశారు.

నిమ్మనపల్లె: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ధనుంజయ, ఎంపీపీ నరసింహులు, వైస్‌ఎంపీపీ జయప్రకాశ్‌రెడ్డి, ఎంపీడీఓ రమేష్‌బాబు ఎంపీడీవో కార్యాలయంలోనూ, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై లోకేష్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపల్ మూర్తి కేజీబీవీ పాఠశాలలో మ్రుని వెంకటమ్మ వందన సమర్పణ చేశారు. జడ్పీహెచ్ఎస్(తెలుగు) విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

కురబలకోటలో

కురబలకోట: అంగళ్లు మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ ఎన్. విజయభాస్కర్ చౌదరి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశ్వం కళాశాల, గోల్డెన్‌వ్యాలీ, రెవెన్యూ, విద్యాశాఖ కార్యాలయాల్లో స్వతంత్ర వేడుకలు నిర్వహించారు.

వాడవాడలా జెండా రెపరెపలు

పెద్దతిప్పసముద్రం: మండలంలోని ఎటీఎం, బూర్లపల్లిలో సర్పంచులు శంకర్, సుబ్బిరెడ్డి గ్రీన్ అంబాసిడర్లను ఘనంగా సన్మానించి చిరు కానుకలు అందజేసారు. తహశీల్దారు శ్రీరాములు నాయక్, ఎంపీడీవో కేఎస్.రాజన్న, ఎంపీపీ మహమూద్, జడ్పీటీసీ శివన్న, వైస్ ఎంపీపీ శోభా శంకర్, ఎస్ఐ నరసింహుడు, ఎంఈఓలు నారాయణ, గౌస్ పీర్, ట్రాన్స్‌కో ఏఈ ఉత్తన్న, డాక్టర్లు శంకర్ తమ కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు.

పీలేరులో

పీలేరు: స్థానిక కోర్టు ఆవరణలో 9వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించారు. సీఐ యుగంధర్, ఎంపీడీవో ఉపేంద్రరెడ్డి, తహశీల్దారు భీమేశ్వరరావు, ఏడీఏ వై.వి.రమణారావు తమ కార్యాలయాల్లో జెడా ఎగురవేశారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జీనత్ షఫీ, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి ఆర్టీసీ డిపోలో డీఎంకుమార్ జెండా ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో వేడుకలు నిర్వహించారు.

బహుమతుల ప్రదానం

గుర్రంకొండ: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సీతమ్మ, తహసీల్దారు కార్యాలయంలో తహశీల్దారు శ్రీనివాసులు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మధురామచంద్రుడు జెండా ఎగుర వేశారు. గుర్రంకొండ తెలుగు జెడ్పీహెస్కూల్లో ఎంఈవో సుబ్రహ్మణ్యం బహుమతుల ప్రదానం చేశారు. విద్యార్థులు జాతీయ జెండా చేతపట్టి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సమ్రీన్ ముక్తియార్, అప్పల్ల, ఎల్వీ.రమణ సర్పంచులు రౌనక్‌భాషా, మంగళాంబ, లలిత, ఆనంద్ పాల్గొన్నారు.

ములకలచెరువు: మండలంలోని అన్ని పంచాయతీలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం స్వాతంత్య్ర దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. సీఐ మధు, ఎస్ఐ గాయత్రి, డాక్టర్ జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

పెద్దమండ్యం: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పూర్ణచంద్రిక, తహశీల్దారు కార్యాలయంలో తహసీల్దార్ సయ్యద్ అహ్మద్, పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ శ్యామ్‌ప్రకాష్, కలిచెర్ల ఉర్దూ హైస్కూల్‌లో సింగిల్ విండో చైర్మన్ కడప సుధాకరరెడ్డి, కెజీబీవీలో శిద్దవరం విశ్వనాథరెడ్డి జెండా ఎగురవేశారు. పెద్దమండ్యం సచివాల యం వద్ద సర్పంచ్ బాషా జెండా ఎగురవేశారు. వెంకటేశ్వరరావు, నాగేంద్ర వరప్రసాద్ పాల్గొన్నారు.

కేవీపల్లె: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఈశ్వరమ్మ, వైస్‌ఎంపీపీ వెంకటరమణారెడ్డి, గ్యారంపల్లె ఏపీఆర్‌జేసీలో ప్రిన్సిపల్ డాక్టర్ చెన్నకేశవులు, సచివాలయాల వద్ద సర్పంచులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గ్యారంపల్లె ఏపీఆర్‌జేసీలో విద్యార్థుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

బి.కొత్తకోట: బి.కొత్తకోట నగర పంచాయతీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఎన్సీసీ విద్యార్థుల కవాతు ఆకట్టుకుంది. జ్యోతి చౌక్‌లో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. మాజీ సైనికులు నటేశ్వరరరావు, వెంకటరమణారెడ్డి, ప్రసాద్, రైతులు గంగులప్ప, తదితరులు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులందజేశారు.

ఆయట్టుకున్న వేషధారణ

కలకడ : ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ శ్రీదేవి, సీఐ కార్యాలయంలో సీఐ గురునాథ, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రామాంజనేయులు, పాఠశాలల్లో విద్యా కమిటీ చైర్మెన్లు జెండా ఆవిష్కరించారు. కోనలో 400 అడుగుల మువ్వన్నెల జెండా ఊరేగించారు. అతిథులు విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



కలికిరి సీఆర్‌పీఎఫ్ కేంద్రంలో జెండా ఆవిష్కరిస్తున్న డీఐజీ అనుపమ్‌శర్మ, జవాన్లు



వాల్మీకిపురం కోర్టులో జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న జూనియర్ సివిల్ కోర్టు జడ్జి గురు అరవింద్



బి.కొత్తకోట ఎమ్మార్వో కార్యాలయంలో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో అధికారులు, చిన్నారులు



కలికిరి సైనిక పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు



మున్సిపాలిటీలో జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, మనూజారెడ్డి, కమిషనర్ ప్రమీల



భరతమాత చిత్రపటాన్ని పురవీధుల్లో ఊరేగిస్తున్న బీజేవైఎం నాయకులు బండి ఆనంద్ తదితరులు



ఎటీఎం క్రాస్ పంచాయతీలో గ్రీన్ అంబాసిడర్లను సన్మానిస్తున్న సర్పంచ్ ఈశ్వరమ్మ



పీటీఎం జెడ్పీ హైస్కూల్‌లో జెండా ఎగురవేస్తున్న జెడ్పీటీసీ ఉదయ్‌కుమార్, సర్పంచ్ ఆనంద పార్థసారథి

క్లుప్తంగా

విద్యా సామగ్రి వితరణ



పుస్తకాలు అందజేస్తున్న సభ్యులు

పీలేరు: మండలంలోని మేళ్లచెరువు జెడ్పీ ఉన్నత పాఠశాలలో దాతలు జి.గంగయ్య, తదితరులు విద్యార్థులకు గురువారం ప్యాడ్లు, పెన్నులు, నోటు పుస్తకాలు అందజేశారు. పాఠశాల చైర్మన్ పీరయ్య, హెచ్ఎం సురేంద్ర మాట్లాడుతూ విద్యార్థులకు సహకరించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి స్పందన

కలకడ: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా కలకడ ఆసుపత్రిలో మండల కోఆప్షన్ సభ్యులు ఇనయతుల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున తెలిపారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది హాజరై 72 మంది వద్ద రక్తం సేకరించినట్లు తెలిపారు.

వాటర్ బాటిళ్ల పంపిణీ

పెద్దతిప్పసముద్రం: మండలంలోని టి.సదుం హైస్కూల్‌లో 78 మంది విద్యార్థులకు తుమ్మరకుంటకు చెందిన యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు రాజేష్ ఆధ్వర్యంలో ఉచితంగా వాటర్ బాటిళ్లు అందజేశారు. తిమ్మిరెడ్డిపల్లి పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలు పంచి పెట్టారు.

బాధ్యతల స్వీకరణ

కలకడ: కలకడ సీఐగా ఎస్.గురునాథ, ఎస్ఐగా బి.రామాంజనేయులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కలకడ, కెవిపల్లె, గుర్రంకొండ మండలాల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణే ప్రథమ కర్తవ్యంగా పని చేస్తామని, చోరీల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెడతామని అన్నారు.

ఎస్సీ వర్గీకరణ న్యాయబద్ధం కాదు



నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న మాల మహానాడు నాయకులు

కేవీపల్లె: ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు న్యాయబద్ధం కాదని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు చింతపర్తి శివయ్య అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని కొండారెడ్డిగారిపల్లెలో మాల మహానాడు నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ ముమ్మందు ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. రవికమార్, రెడ్డెప్ప, పరంజ్యోతి, ప్రసాద్, వెంకటరమణ, సతీష్, శ్రీకాంత్, కృష్ణయ్య పాల్గొన్నారు.

పీలేరురూరల్: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ మాల మహానాడు నాయకులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను బహిష్కరిస్తూ నిరసన తెలిపారు. మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణీకుమార్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మాలలకు వ్యతిరేకంగా పనిచేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు భానుప్రకాష్, వెంకటరామయ్య, దుబ్బా రామ్‌మోహన్‌రెడ్డి, దప్పేపల్లె ఆనంద్, లోకనాథం, ద్వారక, సురేంద్ర, బాలగంగాధర్, రెడ్డెప్ప, ఈగచలపతి, హరిబాబు పాల్గొన్నారు.

ఆస్పత్రి ఎదుట అరవింద స్టోర్స్ ప్రారంభం

మదనపల్లె: పట్టణంలోని సీటీఎం రోడ్, పార్థ డెంటల్ ఆస్పత్రి ఎదురుగా గురువారం ది అరవింద్ స్టోర్స్‌ను కే.అజీముల్లా ప్రారంభించారు. నిర్వాహకులు మాసూం రఫీ మాట్లాడుతూ... అరవింద్ స్టోర్ ప్రముఖ ఫ్యాషన్ రీటైలర్ సంస్థ అని, పురుషులు, మహిళలు, పిల్లల కోసం విభిన్నమైన ప్రీమియం నాణ్యతతో కూడిన వస్త్ర ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో స్టోర్ ఇన్‌చార్జ్ రాజశేఖర్, మేనేజర్ మనోహర్, రాజు, సుకీర్త్ తదితరులు పాల్గొన్నారు.



అరవింద్ స్టోర్‌ను ప్రారంభిస్తున్న నిర్వాహకులు

కోర్టు భవనాలు పరిశీలించిన జడ్జి



ఆయిల్ సీడ్స్ భవనాలు పరిశీలిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.భీమారావు

పీలేరు రూరల్: పీలేరు కోర్టు సముదాయాలు, జడ్జి బంగ్లా, ఇతర భవనాలను చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.భీమారావు గురువారం పరిశీలించారు. అనంతరం మదనపల్లె మార్గంలోని పాల శీతలీకరణ, ఆయిల్ షెడ్ భవనాలను తనిఖీ చేశారు. 11వ అదనపు జిల్లా జడ్జి, బార్ అసోషియేషన్ అధ్యక్షుడు, ఆర్అండ్‌బీ డీఈలతో కలిసి పాత కోర్టులకు మరమ్మతులు చేయాలా? ఇతర ప్రభుత్వ బిల్డింగ్‌ల్లోకి మార్పు చేయాలా? అనే అంశాలపై చర్చించారు. నివేదిక అందిస్తే హైకోర్టుకు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 11వ ఏడీజే జడ్జి డాక్టర్ శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ జడ్జి కె.రావు, సీనియర్ సివిల్ జడ్జి కె.రవి, బీసీ.పురుషోత్తంరెడ్డి, న్యాయవాది సివి.రవి, అర్ అండ్‌బీ డీఈ సుజాత పాల్గొన్నారు.

వరలక్ష్మీ వ్రతం సందడి



శ్రావణ శుక్రవారం రోజున వరలక్ష్మీవ్రతం ఉండడంతో పూజా సామాగ్రి కొనేందుకు ప్రజలు ఎగబడ్డారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో పూల మార్కెట్‌కు పెద్ద ఎత్తున తరలిరావడంతో సందడిగా కనిపించింది. బంతి పూలు కిలో రూ.100, మూర పూలు రూ.20 పలికింది. వివిధ రకాల పండ్లకు మంచి గిరాకీ లభించింది. -పీలేరు రూరల్

సొసైటీ బ్యాంకుల రికార్డులు తనిఖీ

పెద్దతిప్పసముద్రం: స్థానిక సొసైటీ బ్యాంకులోని రికార్డులను బి.కొత్తకోట డీసీసీబీ మేనేజర్ శివారెడ్డి గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. బ్యాంకుల కంప్యూటరీకరణలో భాగంగా ఆయన రోజువారీ లావాదేవీలపై ఆరా తీసారు. ఎందరు రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదై ఉన్నాయనే విషయాలను సీఈఓ చంద్రశేఖర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఓటు హక్కు కలిగి ఉన్న రైతుల వివరాలు కంప్యూటరీకరించాలని కోరారు.

షి లర్న్-షి లీడ్ పోస్టర్ల ఆవిష్కరణ

మదనపల్లె సిటీ: పట్టణంలోని ఫోర్డు కార్యాలయంలో షి లర్న్-షి లీడ్ పోస్టర్లను ప్రముఖ గాయని, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ శోభరాజ్ గురువారం ఆవిష్కరించారు. క్రై, ఫోర్డు సంయుక్తంగా నిర్వహిస్తున్న పూరి పదాయ్ దేశ్‌కి భలాయ్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ బాలికలను ఉన్నత చదువులు చదివించాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు.

కోట.. పర్యాటకులతో కిటకిట



స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గుర్రంకొండ కోటలో పర్యాటకులు సందడి చేశారు. ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లాల నుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు, విద్యార్థులు కోట వద్దకు చేరుకుని ఉల్లాసంగా గడిపారు. పలు పాఠశాలల యాజమాన్యాలు తమ పిల్లల్ని బస్సుల్లో కోటకు తీసుకొచ్చి ప్రాచీన కట్టడాల విశేషాలను వివరించారు. -గుర్రంకొండ